క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో సిందూరార్చన



మేడూరు(గంపలగూడెం): మేడూరు శ్రీవీరాంజనేయస్వామి ఆలయంలో జరుగుతున్న సప్తాహ వేడుకల్లో గురువారం సహస్ర నామ సిందూరార్చనను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ అర్చకుడు కోమండూరి రామచంద్రాచార్యులు, అర్చక బృందం.. విష్వక్సేన పూజతో రెండోరోజు ప్రత్యేక కార్యక్రమాలను ప్రారంభించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం జరిగింది. ఆలయ కమిటీ చైర్మన్ ముత్యాల రామకృష్ణ, మేనేజర్ జె.వెంకటేశ్వరరావు, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో బోర్డ్ ఆఫ్ స్టడీస్

మైలవరం: స్థానిక డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వేదికగా బోర్డు ఆఫ్ స్టడీస్ కార్యక్రమం గురువారం ఆన్‌లైన్‌లో నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇళ్ల రవి తెలిపారు. సోషియాలజీ, సైకాలజీ, ఫిలాసఫీ, ఎకనామిక్స్, హిస్టరీ, పొలిటికల్ సైన్స్, సోషల్ వర్క్, ట్రావెల్ అండ్ టూరిజం, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, బోటనీ, జువాలజీ, హార్టికల్చర్ తదితర సబ్జెక్టుల్లో ఎక్స్‌పర్ట్స్, సీనియర్ ఫ్యాకల్టీలతో అకడమిక్ ఇయర్ 2023–24 కు సంబంధించి బోర్డ్ ఆఫ్ స్టడీస్ నిర్వహించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కృష్ణా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ జ్ఞానమణి, రిజిస్ట్రార్ వీరబ్రహ్మాచారి, అకడమిక్ ఆడిటర్ డాక్టర్ నవీన్, కృష్ణా యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుందర్‌కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రేమతత్వమే క్రీస్తు మార్గం



ఆగిరిపల్లి: ప్రేమతత్వమే క్రీస్తు మార్గమని ప్రతి ఒక్కరూ తోటివారితో స్నేహపూర్వకంగా మెలిగితే సమాజానికి మేలు కలుగుతుందని బి.ప్రేమ్‌కుమార్ తెలిపారు. కనసానపల్లి పరిశుద్ధ పౌలు సీఎస్ఐ చర్చి ప్రాంగణంలో పాస్టర్ కె.ఐజక్ జాన్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి గ్రాండ్ సెమీక్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులు ఎస్సై చంటిబాబు, ఎంఈఓ కె.ఆనంద్ కుమార్ క్రిస్మస్ కేక్ కోసి శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు.

మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్టు

రెడ్డిగూడెం: స్థానిక గీతాంజలి హైస్కూల్లో గురువారం మండల స్థాయి జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యాన నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్టును నిర్వహించారు. మండలంలో 16 జట్లు పాల్గొనగా దీనిలో ప్రభుత్వ స్కూల్ విభాగంలో మోడల్ స్కూలు మద్దులపర్వ విద్యార్థులు ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందారని గీతాంజలి హైస్కూల్ కరస్పాండెంట్ కోటిరెడ్డి తెలిపారు. కూనపరాజుపర్వ హైస్కూలు ప్రధానోపాధ్యాయుడు గంగిరెడ్డి ప్రసాద్, ఉపాధ్యాయులు చలపతిరావు, జగన్‌మోహన్‌రెడ్డి, రాఘవేంద్రరావు, శ్రీను పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జాకీర్‌హుస్సేన్ కళాశాలలో చెకుముకి సైన్స్ సంబరాలు జరిగాయి. ఎంపీపీ పాలడుగు జోత్స్న, జేవీవీ జిల్లా ఉపాధ్యక్షుడు కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తిరువూరు: స్థానిక సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో చెకుముకి సైన్స్ సంబరాలు జరిగాయి. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా గౌరవాధ్యక్షుడు డాక్టర్ రవీంద్ర, జేవీవీ ఉపాధ్యక్షుడు హరికృష్ణ, సుధాకర్, ఉషారాణి, సుభానీ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే సీఎం జగన్ ధ్యేయం



వైఎస్సార్ సీపీ తిరువూరు నియోజకవర్గ కార్యాలయం వద్ద సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకల్లో ఎమ్మెల్యే రక్షణనిధి



నూజివీడు చిన్నగాంధీబొమ్మ సెంటర్‌లో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు, పక్కన మున్సిపల్ చైర్‌పర్సన్ రామిశెట్టి త్రివేణీదుర్గ



గంపలగూడెం కేజీబీవీలో..



తునికిపాడులో వేడుకలు

ఘనంగా సీఎం జగన్ పుట్టినరోజు వేడుకలు

నూజివీడు: అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన చేస్తూ రాష్ట్రాన్ని ప్రగతిపథంలో పరుగులు పెట్టిస్తున్నారని ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను పట్టణంలోని చిన్నగాంధీబొమ్మ సెంటర్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధుల నడుమ ఎమ్మెల్యే ప్రతాప్ కేక్ కోశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అర్హులందరికీ అందిస్తున్నారన్నారు. మరో 30 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి ఉంటారన్నారు. నూజివీడు నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిందంటే గతంలో వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలోనూ, ప్రస్తుతం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనేనని తెలిపారు.. టీడీపీ హయాంలో.. నిట్ సంస్థను ఆగిరిపల్లి మండలంలో ఏర్పాటు చేస్తామని తీసుకెళ్లి తాడేపల్లిగూడెంలో ఏర్పాటు



గొల్లపూడిలో కేక్ కట్ చేస్తున్న నేతలు

చేశారన్నారు. నూజివీడును రాజధాని అని ప్రకటించిన టీడీపీ ఆ తరువాత వేరేచోట ఏర్పాటు చేసి తీరని ద్రోహం చేశారన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని విమర్శించే హక్కు చంద్రబాబుకుగానీ, ఆయన కొడుకు లోకేష్‌కుగానీ లేదన్నారు. ప్రజలకు మిఠాయిలు, కేకులు పంచారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ గుడిమళ్ల కృష్ణంరాజు, మున్సిపల్ చైర్‌పర్సన్ రామిశెట్టి త్రివేణీదుర్గ, వైస్ చైర్మన్‌లు పగడాల సత్యనారాయణ, కొమ్ము వెంకటేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు శీలం రాము తదితరులు పాల్గొన్నారు.

భవానీపురం(విజయవాడపశ్చిమ): రూరల్ మండలం గొల్లపూడిలోని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ కార్యాలయంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. తొలుత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఎంపీపీ పాలడుగు జోత్స్న, పార్టీ నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కొండపల్లి వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద పట్టణ అధ్యక్షుడు మిక్కిలి శరభయ్య, వార్డు కౌన్సిలర్లు .. రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పీఏసీఎస్ చైర్మన్ మునగాల సాంబశివారెడ్డి, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు లంకే దేవకుమారి, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

మైలవరం: స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు జి.వెంకట్రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అప్పిడి సత్యనారాయణరెడ్డి, ఎంపీపీ ఇస్లావత్ ప్రసన్నరాణిస్వామి, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు జొన్నలగడ్డ గంగాధరరావు, జెడ్పీటీసీ సభ్యుడు ఎస్ తిరుపతిరావు, వైస్ ఎంపీపీ షేక్ రహీమ్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి అప్పిడి కిరణ్‌కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల వద్ద నుంచి విద్యార్థులు ర్యాలీ చేసి, ఎల్‌హెచ్ కాంప్లెక్స్ వద్ద, మూడు విగ్రహాల సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వెల్వడంలో వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు నరసింహారెడ్డి, ఆధ్వర్యంలో, చంద్రాల, గణపవరం, పుల్లూరు, పొందుగల, చంద్రగూడెం, తోలుకోడు తదితర గ్రామాల్లో వేడుకలు నిర్వహించారు.

గంపలగూడెం: గంపలగూడెం గాంధీ సెంటర్, రామ్మోహన్ థియేటర్ సెంటర్, తోటమూల వై–జంక్షన్, తునికిపాడు గాంధీ సెంటర్, అనుముల్లంక, కనుమూరు, కొణిజెర్ల, గంగాదేవిపాటు తదితర గ్రామాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజును పండుగలా చేశారు. తోటమూలలో పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిరుపేదలు, వృద్ధులు, వికలాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఎంపీపీ గోగులమూడి శ్రీలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు కోట శామ్యూల్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు చావా వెంకటేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడు కొత్తగుండ్ల నరసింహారావు, జిల్లా కమిటీ సభ్యులు చెరుకు నరసారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రెడ్డిగూడెం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం పురస్కరించుకుని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యుడు పాలంకి విజయభాస్కరరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు బొలగాని తిరుపతిరావు, మండల సచివాలయాల కన్వీనర్ ఉయ్యూరు భరత్ కుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ చాట్ల రాబర్ట్, ఎంపీటీసీ సభ్యుడు కుప్పిరెడ్డి వర ప్రసాద్‌రెడ్డి, రైతు సలహా మండలి అధ్యక్షుడు బత్తుల వెంకటేశ్వరరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు బత్తుల శ్రీనివాసరెడ్డి, శ్రీరాంపురం సొసైటి అధ్యక్షుడు నాదెళ్ల చెన్నకేశవరావు, సర్పంచ్ అట్లూరిశ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

ఎ.కొండూరు: కంభంపాడు, చీమలపాడు, రామచంద్రాపురం, కృష్ణారావుపాలెం, ఎ.కొండూరు, రేపూడి, పోలిశెట్టిపాడు, కోడూరు, గొల్లమండల, మాధవరం, గోపాలపురం పలు గ్రామాల్లో గురువారం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కోసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ కాలసాని నాగలక్ష్మి, జెడ్పీటీసీ భూక్య గనియా, వైఎస్సార్ సీపీ యూత్ నాయకులు కె. చెన్నారావు, పీఏసీఎస్ అధ్యక్షులు ఎ.వెంకటరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): కొండపల్లి మున్సిపాల్టీ కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి సీఎం జగన్‌మోహన్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. వార్డు, గ్రామ సచివాలయ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జానీపాషా అధ్యక్షతన జరిగిన వేడుకల్లో మున్సిపల్ కమిషనర్ సీహెచ్ వెంకటేశ్వర్లు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు. ఎన్టీటీపీఎస్ ప్రధాన గేటు వద్ద వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.మోహనరావు ఉద్యోగులతో కలసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎండీ వాహెద్, ఎస్కే బడేమియా తదితరులు పాల్గొన్నారు.

జి.కొండూరు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నాయకులు కేక్ కట్ చేశారు. గడ్డమణుగు గ్రామ శివారులోని రైతు క్షేత్రంలో రైతులు, కూలీలు కలిసి కేకును కట్ చేసి ముఖ్యమంత్రిపై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. స్థానికులు మిఠాయిలు పంచారు.

విస్సన్నపేట: స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద జరిగిన వేడుకల్లో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు, జెడ్పీటీసీ సభ్యుడు భీమిరెడ్డి లోకేశ్వర రెడ్డి, సర్పంచ్ సాధుపాటి నాగమల్లీశ్వరి, కేడీసీసీబీ డైరెక్టర్ భూక్యా రాణి, వైస్‌ఎంపీపీ రెడ్డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. వైఎస్సార్ సీపీ యూత్ ఆధ్వర్యాన స్థానిక సెయింట్‌థెరిస్సా స్కూల్ నుంచి సిద్ధార్థ స్కూల్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. నేతలు, స్థానికులకు కేక్, మిఠాయిలు పంచారు.

ముసునూరు: రాష్ట్రంలో స్వర్ణయుగం పరుగులు తీస్తోందని ఎంపీపీ కొండా దుర్గాభవాని వెంకట్రావు, జెడ్పీటీసీ వరికూటి ప్రతాప్ పేర్కొన్నారు.

వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మూల్పూరి నాగవల్లేశ్వరరావు ఆధ్వర్యంలో వైస్ ఎంపీపీలు కె.రాజానాయన, పి.గంగాధర్‌ల అధ్యక్షతన గురువారం మండలంలో వేడుకలు నిర్వహించారు. మండలంలో జరిగిన కార్యక్రమాల్లో స్టేట్ హిస్టరీ అకాడమీ డైరెక్టర్ స్వరూపరాణి, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

చాట్రాయి: మండలంలోని అన్నిగ్రామాల్లో జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు జరిగాయి. స్థానిక సెంటర్‌లో భారీ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ లంకా నిర్మల, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మిద్దె బాలకృష్ణ, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు చల్లగుళ్ల జగన్‌మోహనరావు, వైఎస్సార్ సీపీ నాయకులు చెలికాని బాబ్జి, దామెర ప్రసాదుబాబు పాల్గొన్నారు. నరసింహారావుపాలెంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పుచ్చకాయల సుబ్బారెడ్డి, చనుబండలోని మేదర బజారులో వనమ వాసు, సెంటర్లో కంచర్ల భాస్కరరావు కేక్ కట్ చేశారు.

ఆగిరిపల్లి: స్థానిక బస్టాండ్ సెంటర్లో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పల్లగాని నరసింహారావు ఆధ్వర్యంలో సీఎం పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ గొర్ల అనూష తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎస్‌పి పేటలో జిల్లా కార్యదర్శి మచ్చా హరిబాబు, సర్పంచ్ కూరాకుల శ్రీనివాస్, ఎంపీటీసీ కంచర్ల నిర్మల కుమారి సాగర్ ఆధ్వర్యంలో వెయ్యి మందికి అన్నదానం చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పిన్నిబోయిన వీరబాబు, పంచాయతీరాజ్ జిల్లా ఉపాధ్యక్షుడు రాఘవరపు సురేషుబాబు, తదితరులు పాల్గొన్నారు.

కొటికలపూడి(ఇబ్రహీంపట్నం): కొటికలపూడిలో సర్పంచి రెంటపల్లి నాగరాజు ఆధ్వర్యంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. పార్టీ మండల కన్వీనర్ బొంతా సాంబశివరావు, పార్టీ నాయకులు బండి వెంకటరావు, మండల కోఆప్షన్ సభ్యుడు పఠాన్ నాగుల్ మీరా, దుర్గారావు కేక్ కట్ చేశారు.

పొలిటికల్ హీరో వైఎస్ జగన్

తిరువూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాజకీయాల్లో తిరుగులేని కథానాయకుడని తిరువూరు ఎమ్మెల్యే రక్షణనిధి అన్నారు. సీఎం పుట్టిన రోజు వేడుకను తిరువూరు నియోజకవర్గంలో గురువారం ఘనంగా నిర్వహించారు. జగన్‌మోహన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతూ ఎమ్మెల్యే రక్షణనిధి తిరువూరు నియోజకవర్గ కార్యాలయంలో కేక్ కట్ చేసి పార్టీ నాయకులు, అభిమానులకు మిఠాయిలు పంచారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. పార్టీ కార్యకర్తలు, అభిమానులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఏఎంసీ చైర్మన్ శీలం నాగనర్సిరెడ్డి, తిరువూరు ఎంపీపీ గద్దల భారతి, జెడ్పీటీసీ యరమల రామచంద్రారెడ్డి, నగర పంచాయతీ చైర్‌పర్సన్ గత్తం కస్తూరిబాయి, వైస్ చైర్‌పర్సన్లు విజయలక్ష్మి, వెంకటేశ్వరి, తదితరులు పాల్గొన్నారు. మండలంలోని మునుకుళ్ల, పెద్దవరం, ఎర్రమాడు, కోకిలంపాడు, మల్లేల, కాకర్ల, లక్ష్మీపురం, రోలుపడి, ఆంజనేయపురం గ్రామాల్లో కూడా పుట్టినరోజు వేడుకలు చేశారు.

సీఎంపై మహిళా కూలీల అభిమానం

గానుగపాడు(తిరువూరురూరల్): రోజువారీ కూలిపనులు చేసి జీవించే మహిళలు పొలంలోనే తమ అభిమాన నేత, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు చేశారు. తిరువూరుకు చెందిన పింగళి అన్నపూర్ణ, కొలికపోగు తులసమ్మ, మరియమ్మ, లోహితల ఆధ్వర్యాన్ కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు.



కంభంపాడులో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ నాగలక్ష్మి, జెడ్పీటీసీ భూక్య గనియా



ముసునూరు జగ్జీవన్ సెంటర్‌లో..



కొండపల్లిలో వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద..



చాట్రాయిలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



ఆగిరిపల్లిలో జరిగిన వేడుకలు



ఇబ్రహీంపట్నంలో కేక్ కోస్తున్న నాయకులు



మైలవరంలో వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న నేతలు



రెడ్డిగూడెంలో రక్తదాన శిబిరం



కొండపల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద ..



గడ్డమణుగు గ్రామ శివారులోని టమాటా తోటలో కేకును కట్ చేస్తున్న రైతులు, కూలీలు



లోపూడిలో కేక్ కట్ చేస్తున్న నేతలు



జి.కొండూరు మండల పరిషత్ కార్యాలయంలో..

విద్యతోనే సమాజంలో మార్పు

నూజివీడు: ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను అందించడం ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యారంగంలో డిజిటల్ విద్యా విప్లవానికి శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. పట్టణంలోని జెడ్పీ బాలికల హైస్కూల్‌లో 8వ తరగతి విద్యార్థినులకు గురువారం ఎమ్మెల్యే మేకా ప్రతాప్ ట్యాబ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యతోనే సమాజంలో మార్పు వస్తుందని భావించి ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. పేద పిల్లలకు ఇంగ్లిష్ మీడియం చదువును అందుబాటులోకి తెచ్చారన్నారు. బైజూస్ కంటెంట్‌ను ఉన్నత వర్గాల వారు డబ్బులు పెట్టి కొనుక్కొని తమ పిల్లలకు నేర్పించుకుంటున్నారని, దీన్ని రాష్ట్ర ప్రభుత్వం పేద వర్గాల పిల్లలకు ఉచితంగా అందిస్తోందన్నారు. 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబు ఏనాడైనా పేద వర్గాల పిల్లల గురించి ఆలోచించారా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో డీవైఈవో సేవియా, జెడ్పీ వైస్‌చైర్మన్ గుడిమళ్ల కృష్ణంరాజు, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు పగడాల సత్యనారాయణ, కొమ్ము వెంకటేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు శీలం రాము, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు రామిశెట్టి మురళీకృష్ణ, ఎంఈవో–2 జమలయ్య, హైస్కూల్ హెచ్‌ఎం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ముసునూరు: జగనన్న ముందు చూపుతో కార్పొరేట్ విద్యా వసతులు పల్లె బడులకు తరలివచ్చాయని నూజివీడు ఎమ్మెల్యే మేకా వెంకటప్రతాప్ అప్పారావు అన్నారు. ముసునూరు హైస్కూల్లో ఎంఈఓ బీవీ సుబ్బారావు ఆధ్వర్యాన మండలంలోని 14 పాఠశాలల్లో ఎనిమిదో తరగతి చదువుతున్న 488 మంది విద్యార్థులకు గురువారం ట్యాబ్‌ల పంపిణీని ఆరంభించారు. ముందుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఎమ్మెల్యే మేకా ప్రతాప్ కేక్ కట్ చేశారు. అనంతరం హైస్కూల్ హెచ్‌ఎం సునీల అధ్యక్షతన జరిగిన సభ నిర్వహించారు. ఎంపీపీ దుర్గాభవాని వెంకట్రావు, జెడ్పీటీసీ వరికూటి ప్రతాప్, వైస్ ఎంపీపీలు రాజానాయన, గంగాధర్, మాజీ ఎంపీపీ ఆర్.కృష్ణకుమారి, స్టేట్ హిస్టరీ అకాడమీ డైరెక్టర్ పి.స్వరూపరాణి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మూల్పూరి పాల్గొన్నారు.



నూజివీడులో విద్యార్థులకు ట్యాబ్‌లను అందజేస్తున్న నూజివీడు ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు

ఏ.కొండూరు: మండలంలోని ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు భూక్య గనియా, ఎంపీపీ కాలసాని నాగలక్ష్మి, వైఎస్సార్ సీపీ మండల యూత్ అధ్యక్షుడు కాలసాని చెన్నారావు, ఎంపీటీసీ సభ్యుడు కోటా పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: కొత్త చిలుకూరు ఎంపీయూపీ పాఠశాల, కొండపల్లి జెడ్పీ పాఠశాలల్లో ఎంపీపీ పాలడుగు జోత్స్న ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఎంఈవో సీహెచ్ పుష్పలత, ఎంఈవో–2 రత్నశ్యామ్, హెచ్‌ఎంలు శేషగిరిరావు, నిర్మలవాణి తదితరులు పాల్గొన్నారు.

తిరువూరు: స్థానిక జెడ్పీ బాలికోన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థులకు గురువారం ఎమ్మెల్యే రక్షణనిధి ట్యాబ్‌లు పంపిణీ చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు యరమల రామచంద్రారెడ్డి, ఎంపీపీ గద్దల భారతి, నగర పంచాయతీ చైర్‌పర్సన్ కస్తూరిబాయి పాల్గొన్నారు.



తిరువూరు జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో ట్యాబ్‌ల పంపిణీలో ఎమ్మెల్యే రక్షణనిధి

విస్సన్నపేట: పేద విద్యార్థుల అభ్యున్నతికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని జెడ్పీటీసీ సభ్యుడు భీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి అన్నారు. స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను గురువారం అందజేసారు. మండలంలో 290 మంది 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు అందించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎస్.వెంకటరమణ, ఎంఈఓ సుధాకర్, సర్పంచ్ నాగమల్లీశ్వరి, కేడీసీసీబీ డైరెక్టర్ భూక్యా రాణి, వైఎస్సార్ సీపీ జిల్లా ఈసీ సభ్యులు అనుమోలు శివబాజీ, పట్టణ అధ్యక్షుడు నెక్కళపు కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

గంపలగూడెం: పేద, మధ్య తరగతి కుటుంబాల పిల్లల చదువుకు ప్రభుత్వమే అన్ని వసతులు కల్పిస్తోందని ఎంపీపీ గోగులమూడి శ్రీలక్ష్మి తెలిపారు. గంపలగూడెం కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో మండల పరిధిలో ప్రభుత్వ పాఠశాలల్లోని 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. మండలంలోని 16 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 514 మంది విద్యార్థులకు అందజేశారు. జెడ్పీటీసీ సభ్యుడు శామ్యూల్, పెద్దకొమిర సర్పంచ్ వేముల కస్తూరి, వైఎస్సార్ సీపీ మండల , పట్టణ శాఖల అధ్యక్షులు చావా వెంకటేశ్వరరావు, కొత్తగుండ్ల నరసింహారావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

భవానీపురం(విజయవాడపశ్చిమ): గొల్లపూడి జెడ్పీ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులు 44 మందికి గురువారం ఉచితంగా ట్యాబ్‌లను పంపిణీ చేశారు. జెడ్పీటీసీ కె.సువర్ణరాజు, విజయవాడ రూరల్ మండల అభివృద్ధి అధికారి భార్గవి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విష్ణువర్ధన్‌రావు, ఎంఈఓ–2 సూరిబాబు, పాఠశాల ఇన్‌చార్జ్ కె.వి జయలక్ష్మి, ఎలిమెంటరీ పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్‌ఎం హేమలత పాల్గొన్నారు.

రెడ్డిగూడెం: మండల జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యార్థులకు ట్యాబ్‌లను జెడ్పీటీసీ పాలంకి విజయభాస్కరరెడ్డి గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బొలగాని తిరుపతిరావు, మండల సచివాలయాల కన్వీనర్ ఉయ్యూరు భరత్‌కుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ –1 చాట్ల రాబర్టు, ఎంపీటీసీ సభ్యులు కుప్పిరెడ్డి వర ప్రసాద్‌రెడ్డి, రైతు సలహామండలి అధ్యక్షుడు బత్తుల వెంకటేశ్వరరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు బత్తుల శ్రీనివాసరెడ్డి, మండల రైతు సంఘం అధ్యక్షులు ఉయ్యూరు సత్యనారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఇష్టపడి చదవాలి

మైలవరం: విద్యార్థులు ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని మైలవరం ఎంపీపీ ఇస్లావత్ ప్రసన్నరాణి తెలిపారు. మైలవరం డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు బైజూస్ ట్యాబ్స్‌ను గురువారం అందజేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అప్పిడి సత్యనారాయణరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు ఎస్.తిరుపతిరావు, ఎంఈఓ ఎల్.బాలు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి గడపకూ సంక్షేమ లబ్ధి



ఆగిరిపల్లి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి గడపకూ సంక్షేమ పథకాల లబ్ధి చేకూరిందని జెడ్పీటీసీ పిన్నిబోయిన వీరబాబు తెలిపారు. ఈదులగూడెంలో గురువారం ఏపీకి జగన్ ఎందుకు కావాలంటే.. కార్యక్రమం నిర్వహించారు. రూ.26 కోట్లతో అభివృద్ధి చేసిన సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం పీఏసీఎస్ చైర్మన్ ఈలప్రోలు సుబ్బయ్య ఆధ్వర్యంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పల్లగాని నరసింహారావు, జిల్లా కార్యదర్శి మచ్చా హరిబాబు, పీఏసీఎస్ చైర్మన్ సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.